నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 165 మంగళవారం 16 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# నారావారిపల్లెలో గ్రామ దేవతలకు చంద్రబాబు పూజలు.

### -కుటుంబంతో కలిసి హాజరైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు.
### -సత్యమ్మ, నాగాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు.
### -తన తల్లిదండ్రుల సమాధి వద్ద చంద్రబాబు నివాళి.

ఆంధ్ర ప్రగతి నారావారిపల్లె 15:
సంక్రాంతి పండుగకు స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లిన చంద్రబాబు కుటుంబం సోమవారం ఉదయం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించింది. నందమూరి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ దేవతల గుడికి వెళ్లిన చంద్రబాబు ముందుగా సత్యమ్మకు పూజలు చేశారు. అనంతరం నాగాలమ్మ గుడికి వెళ్లి కొబ్బరి కాయలతో మొక్కు చెల్లించుకున్నారు. ఆ తరువాత తన తల్లిదండ్రుల సమాధి వద్దకు వెళ్లి చంద్రబాబు నివాళులు అర్పించారు. చంద్రబాబు మనుమడు నారా దేవాన్ష్ తో పాటు చిన్నా పెద్దా అందరూ నాగాలమ్మకు మొక్కులు చెల్లిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చంద్రబాబు, లోకేశ్ రాకతో నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏటా సంక్రాంతి పండుగను నారా వారిపల్లెలో జరుపుకోవడం చంద్రబాబు కుటుంబానికి ఆనవాయితీ. ఈ ఏడాది కూడా పండుగకు ఆయన కుటుంబంతో కలిసి ఆదివారం హెలిక్యాప్టర్ లో ఏ. రంగంపేటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ చంద్రబాబు కుటుంబానికి ఘన స్వాగతం లభించింది. స్థానిక నేతలు చంద్రబాబు, లోకేశ్ లకు స్వాగతం పలికారు. ఆక్కడి నుంచి కార్లలో నారావారిపల్లెకు చేరుకున్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి హరికృష్ణ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నారా దేవాన్ష్ తదితరులు రెండు రోజుల క్రితమే నారా వారిపల్లెకు వచ్చారు.



# లోక్ సభ ఎన్నికల్లో మేం ఒంటరిగానే పోటీ చేస్తాం: - మాయావతి

- ఎన్నికల తర్వాత పొత్తులను తోసిపుచ్చిని మాయావతి
- పొత్తులతో వెళ్తే తామే నష్టపోతున్నామన్న మాయావతి
- రాజకీయాల నుంచి వైదొలుగుతాననే ప్రచారంలో వాస్తవం లేదన్న మాయావతి



రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి ప్రకటించారు. పొత్తుల వల్ల తమ పార్టీకి ఎప్పుడూ ప్రయోజనం కనిపించలేదని వ్యాఖ్యానించారు. అయితే ఎన్నికల తర్వాత పొత్తులను మాత్రం ఆమె తోసిపుచ్చలేదు. లక్నోలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ... పొత్తుల వల్ల తామే ఎక్కువగా నష్టపోతున్నామని తెలిపారు. దేశంలోని చాలా పార్టీలు తమ పార్టీతో పొత్తు కోసం ఆసక్తిగా ఉన్నాయని... కానీ తాము ఒంటరిగానే ముందుకు సాగుతామన్నారు. పొత్తుల గురించి ఆలోచించాల్సి వస్తే ఎన్నికల తర్వాత చూస్తామని స్పష్టం చేశారు.ఓబీసీలు, దళితులు, గిరిజనులు, మస్లింల మద్దతుతో తాము 2007లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. కులతత్వం, మతతత్వ పార్టీలకు తాము దూరంగా ఉంటామన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. తన అల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను తన వారసుడిగా గత వారం ప్రకటించానని... అయితే ఈ ప్రకటన తర్వాత తాను రాజకీయాల నుంచి వైదొలుగుతాననే ప్రచారం సాగుతోందని.. కానీ అందులో వాస్తవం లేదన్నారు.

# పీఎం-జన్‌మన్ లబ్ధిదారులకు రూ.540 కోట్లు విడుదల




న్యూఢిల్లీ:
గిరిజనుల అభ్యున్నతకి తమ ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాన్ మంత్రి జన్‌జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కింద ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ లబ్ధిదారులు లక్ష మందికి తొలి ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ. 540 కోట్లను ప్రధాని సోమవారంనాడు విడుదల చేశారు.
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లబ్ధిదారులతో మాట్లాడారు.
ప్రభుత్వ పథాకాలను ఉపయోగించుకోవడం ద్వారా తమ జీవితాలు ఏవిధంగా మెరుగుపడ్డాయో, తమ అనుభవాలు ఏమిటో లబ్ధిదారులు ప్రధానికి తెలియజేశారు. వంటగ్యాసు కనెక్షన్లు, విద్యుత్, పైపుల ద్వారా నీళ్లు, గృహాల వంటి కనీస సౌకర్యాల ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించారు. జన్‌జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా 2023 నవంబర్ 15న పర్టిక్యూలర్లీ వల్నెరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పీవీటీజీ) సామాజిక-ఆర్థిక సంక్షేమం కోసం రూ. 24,000 కోట్ల బడ్జెట్‌తో పీఎం-జన్‌మన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

# ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం...

## పీసీసీ చీఫ్ పదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా



ఏపీ రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ పీసీసీ చీఫ్ పదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా చేశారు. వైఎస్ షర్మిల ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆమెకు ఏపీ కాంగ్రెస్ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గిడుగు రుద్రరాజు రాజీనామా ప్రాధాన్యత సంతరించుకుంది. గిడుగు రుద్రరాజు ఇవాళ తన రాజీనామా లేఖను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అందజేశారు. ఈ క్రమంలో, ఎల్లుండి లోపు ఏపీ కాంగ్రెస్ కొత్త చీఫ్ పేరును ఏఐసీసీ ప్రకటించే అవకాశాలున్నాయి. ఏపీ పీసీసీ చీఫ్ పదవిపై షర్మిలకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి హామీ లభించినట్టు తెలుస్తోంది

# ముఖ్యమంత్రితో కలయిక మార్పు కు సంకేతమా..?



### -నంద్యాల టికెట్టు గోకుల కృష్ణారెడ్డి కేనా.? -వైసిపి లో వారందరూ గోకుల్ కు మద్దతు పలికారా.?

### -బుధవారం ఏమిజరగ నుందో నేతల్లో గుబులు. -మార్పు తో స్థానికులకా... స్థానికేతరులు కా.?

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 14:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిని రేపుతున్నాయి.వైసిపి ప్రభుత్వం లో పెనుమార్పులు సంభవిస్తున్నాయి.ఊహకు అందని మార్పులతో నేతల గుండెలు గుబెల్లుమంటున్నయి.నియోజక మార్పులు సంచలనం గా మారిపోతుంది.మహా,మహా నాయకులు సైతం అధిష్టానం చేస్తున్న మార్పులతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి.నేటికీ దాదాపు కొందరు నేతలకు స్థాన చలనం ఊహించని పరిణామాలు.మంత్రులను సైతం మరో ప్రాంతాల్లో పోటీ చేయాలని చెప్పడంతో ఎమ్మెల్యే ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.ప్రజల మధ్య వున్న నాయకుల కు సర్వేలు,మాటతీరు పై అధిష్టానం దృష్టి పెట్టింది.ఈ నేపథ్యంలోనే నంద్యాల వైసిపి టికెట్టు పై ఆశావహుల ప్రయత్నాలు సాగిస్తున్నారు.నంద్యాల లో ఇటీవల చోటచేసుకున్న పరిణామాలు కొందరు ఆశావహుల కు కలసివచ్చినట్లుగా ఉంది.ఈ నేపథ్యంలోనే వైసిపి టికెట్టు ఆశిస్తున్న జెడ్ పి టిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి వారం నుంచి తాడేపల్లి లో మకాం వేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో సన్నిహిత సంభందాలు వుండడంతో సంక్రాంతి పండుగ సందర్భంగా నంద్యాలలో జరిగిన పరిణామాలను సిఎం దృష్టికి తీసుకొని పోయినట్లు సమాచారం. పోటీకి అన్నిరకాలుగా సిద్ధమై వచ్చానని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం.మరో వైపు ప్రస్తుతం వైసిపి పార్టీలో ఉంటూ ఎవరికి వారే యమునా తీర అన్న విధంగా ఉన్న నేతలందరూ నాకు టికెట్టు ఇస్తే అందరూ నాకు మద్దతు ఇస్తారని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం నంద్యాల లో 2004 నుంచి నాటి కాంగ్రెస్ నుంచి వైసిపి ని నమ్ముకుని పదవులకు అడ్డంపడిన వారికి దూరంగా నేతలు ఉన్నవిషయం తెలిసిందే.డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందిన తర్వాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైసిపి పార్టీ ఏర్పాటు చేయడంతో మొదట్లో పార్టీ కి జెండా మోసిన మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కోట్లు ఖర్చుచేసిన ఆయనకు పదవులు రాకుండా అడ్డుపడడంతో పార్టీలో ఉంటూ దూరంగా వుంటున్నారు.మరో నాయకుడు,న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పార్టీని నమ్ముకుని ప్రాణాలకు తెగించిన కోరిన పదవి రాకపోవడంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు.మాజీ మున్సిపల్ చైర్మన్,పేదల వైద్యులు నౌమాన్ ను కార్యక్రమాలకు దూరం పెట్టడంతో ఆయన సైతం స్థానిక నేతలకు దూరం,దూరం గా ఉంటూ టికెట్టు కు ప్రయత్నాలు సాగిస్తున్నారు.వైసిపి ప్రభుత్వ సలహాదారులు గా ప్రస్తుతం వున్న హబీ బుల్లా 2014 ఎన్నికల్లో ఎస్ డి పి ఐ పార్టీ నుంచి పోటీ చేసి నేతలకు గుబులు పుట్టించారు.ఆయన ఫాలోయింగ్ ,ధైర్యానికి వైసిపి ప్రభుత్వం స్థానిక నేతల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సలహాదారులుగా నియమించింది.స్థానిక నేతల తో అంటి అంట నున్నట్లు తెలుస్తోంది.ఇటీవల వైసిపి ప్రభుత్వం లో చేరిన మిద్దె శాంతి రాముడు పార్టీలో చేరినా ఏ కార్యక్రమాల్లో కనిపించకపోవడం అర్థం కాని పరిస్థితి.2019 లో ఆయన కుమారుడు మిద్దె శివరాం తెలుగుదేశం పార్టీ విజయానికి తనదైన శైలిలో ప్రచారం చేసి అబ్బా అనిపించుకున్నారు.నేడు ఆయన సైతం మౌనంగా వుండడం విశేషం.అన్ని చేతులు కలిస్తేనే పిడికిలి కి పట్టు అనే సామెతగా నేతలందరూ కలిస్తేనే బలం అన్న విషయం తెలిసిందే.2004,2009,2019 లో అందరూ నేతలు కలిసికట్టుగా పార్టీ విజయం కోసం కృషిచేసిన విషయం తెలిసిందే.నేడు అలాంటి పరిస్థితులు చెయ్యి జారిపోయాయి.డబ్బు కంటే అందరి సహకారమే విజయానికి దోహదపడతాయని అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది.నంద్యాల అభ్యర్థి మార్పు కు అధిష్టానం దృష్టిలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలే కారణమని తెలుస్తోంది.మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గొర్రెలు అని సంబోధించడం,సంతలో పశువులు కొన్నట్లు నేను,మా నాయకులు కొన్నామని,ఇండియా..పాకిస్థాన్ అన్న సంచలన వ్యాఖ్యలు చేసి సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం,టిడిపి,జన సేన, బీజేపీ లతో కూడిన పోస్టర్లు మత కల్లోలాలు సృష్టించడానికి వైసిపి నాయకుల ప్రయత్నాలు అంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేస్తూ పోలీస్ శాఖకు పిర్యాదు చేయడం వంటి సంఘటనలు వైసిపి కి మచ్చ తెచ్చినట్లు భావిస్తోంది.మరో వైపు స్థానిక మైనార్టీ నేతలకు ఎంపి టికెట్టు కేటాయించకుండా సినీనటుడు ఆలి కి ఇస్తున్నారనే వార్త గుప్పుమనడంతో మైనార్టీ వర్గాలు భగ్గుమంటున్నారు.ఈ సంఘటనలు అన్ని దృష్టిలో పెట్టుకొని అధిష్టానం నంద్యాల అభ్యార్టీ మార్పు చేస్తున్నట్లు సమాచారం తో గోపవరం గోకుల కృష్ణారెడ్డి,డాక్టర్ నౌమాన్ ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు.మరోవైపు తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడైనా ఎన్.ఎం.డి.ఫరూక్ కు టికెట్టు కేటాయిస్తుందని తెలియడంతో వైసిపి లోని మైనార్టీల లో ఆశలు చిగురించాయి.ఎమ్మెల్యే అయినా ఎంపి అయిన మైనార్టీలకు ఇవ్వాలని పట్టుబట్టినట్లు సమాచారం.పట్టణంలో మూడు సామాజిక వర్గాల ఓట్లు కీలకం.మైనార్టీలు,బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలు కీలకం.ఈ మూడు సామాజిక వర్గాల్లో బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలోని నాయకులకు పదవులు అందని ద్రాక్ష పండుగా మారడంతో 20 ఏళ్లుగా ఎదురుచూసి వైసిపి నేతలపై విరక్తిచెందినట్లు సమాచారం.గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న గంగి శెట్టి విజయకుమార్ స్థానిక నేతల కోసం అప్పట్లో భూమా నాగిరెడ్డి తో ఘర్షణ పడి ప్రాణాలకు తెగించిన విషయాన్ని స్థానిక నేతలు మరచిపోవడం తో ఆర్యవైశ్య సామాజిక వర్గంలో పేరున్న ఆయన సైతం టిడిపి గూటికి చేరుకున్నారు.వైసిపి లో ఇంత మంది నేతల సహకారం వచ్చే ఎన్నికల్లో నష్టాన్ని పూడ్చు కోవాలంటే మిరాకిల్ జరగాలని రాజకీయ మేధావులు అంటున్నారు.పార్టీ కి నష్టం లేకుండా పార్టీ నుంచి దూరంగా వున్న అందరి సహకారం నాకుందని సిఎం దృష్టికి గోకుల కృష్ణారెడ్డి చెప్పినట్లు సమాచారం.ఆర్యవైశ్య మరో నాయకుడు బిందెల సుదర్శన్ సైతం దూరంగా వుండడం విశేషం.వైసిపి అధిష్టానం అన్ని ఆలోచన చేసి టికెట్టు ఎవరికి ఇస్తుందో వేచి చూద్దాం.

# పెద్దకొట్టాల లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమానం.

**-1600 వందల చీరెలు పంపిణీ. -భారీ ర్యాలీ...అడుగడుగునా నీరాజనాలు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 15:

నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు బహుమతులు అందించారు.సంక్రాంతి పండుగ రోజు గ్రామంలో ముగ్గుల పోటీలు మాజీ సర్పంచ్ ప్రసాద రావు,విజయ్ ల అధ్వర్యంలో నిర్వహించారు.ముగ్గుల పోటీలను తిలకించడానికి వెళ్లారు.గ్రామానికి చేరుకున్న అభిరుచి మధుకు ఘన స్వాగతం పలికారు.మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.అభిమానులు డప్పు వాయిద్యాలతో, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.అనంతరం వరుస బహుమతులు సాధించిన వారికి 3 వేలు,2 వేలు, వెయ్యి,516,516 లు మహిళలకు అందించారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ చీరెలు పంపిణీ చేశారు.గ్రామంలో హరిజనవాడ, వీసీ కాలనీల్లో వి.రామారావు అధ్వర్యంలో మహిళలకు 1300 చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అభిరుచి మదు మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయం గ్రామాలు అన్నారు.పట్టణాల్లో కంటే గ్రామీణ వాతావరణంలో పండుగలు కలిసి మెలిసి చేసుకుంటారని అన్నారు.సంక్రాంతి అంటేనే పచ్చని తోరణాలు,కళ్ళాపులు, రంగువల్లులు,గొబ్బెమ్మలు,హరిదాసులు,గంగిరెద్దుల కొలాహాలు గ్రామీణ ప్రాంతాల్లో నే కనువిందు చేస్తాయని అన్నారు.మహిళలకు ఉత్సాహం నింపడానికి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి నగదు బహుమతులతో పాటు చీరెలు పంపిణీ చేశామని అన్నారు.గ్రామంలో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది.గ్రామ పెద్దలకు,మహిళలకు పేరు,పేరు న ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థికి సైకిల్ అందజేసిన శెట్టి విజయ్ కుమార్.


**--బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపు.**

**--చదువుతోనే ఉజ్వల భవిష్యత్. -- అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 15:

శిరివెళ్ల మండల పరిధిలోని మజారా గ్రామమైన ఖాదరబాదరా గ్రామానికి శెట్టి విజయ్ కుమార్ విచ్చేసిన సందర్భంగా ఆ గ్రామ పెద్దలు శాలవతో పూలదండలతో ఆయనకు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రామచంద్రుడు కుమారుడు బండి చంద్ర రాకేష్ కు ఆర్రౌ కనెక్షన్ లిమిటెడ్ అధినేత, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంటాక్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి విజయకుమార్ ఆదివారం సైకిల్ అందజేశారు.

ఆ గ్రామం నుండి ఏపీ మోడల్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న చంద్ర రాకేష్ కొన్ని కిలోమీటర్ల దూరం ఉండడంతో రోజు నడుచుకుంటూ విద్యార్థి స్కూల్ కు వెళ్తున్నాడు. విషయం తెలుసుకున్న శెట్టి విజయ్ కుమార్ మానవతా దృక్పథంతో విద్యార్థికి సైకిల్ అందించారు. ఈ సందర్భంగా శెట్టి విజయకుమార్ మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టి విజయ్ కుమార్ రెండవ కుమారుడు శెట్టి ప్రణీత్, సత్రం ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, అంగం శివ రాయల్ (జర్నలిస్ట్), నీలి రామారావు, ప్రసాదు, సంతోష్, మునయ్య, బండి వెంకట చంద్రుడు, బండి ఎద్దుల చెన్నప్ప, బండి వెంకట చెన్నయ్య, సాయికుమార్, పవన్ కుమార్, శ్రీనివాసులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# పదవిని అలంకారంగా చూస్తున్న ఎస్సీ ఎస్టీ చైర్మన్.

**-సిపిఐ (యంయల్) జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపణ**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 15:

ఎస్సీ ఎస్టీ చైర్మన్ పదవులను అలంకారంగా మార్చుకుంటున్నారు. తప్ప రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ లపై జరిగే దాడులు ఎక్కువైయ్యయని వాటిని అరికట్టడంలో కాని వాటి పైన మాట్లాడకపోవడం చాలా దారుణమైన విషయమని సిపిఐ (యంయల్) జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయించడానికి కూడా అధికారులు నాయకులు అడ్డుపడుతున్న వీరు మాత్రం పదవులను అలంకారంగా మార్చుకుని పదవులు అధికారం ప్రజల ధనాని దుర్వినియోగపరచడం లో ముందంజలో వున్నారు. తప్ప శాశ్వత పరిష్కారం కోసం నాయకులను నిలదీయడం లో విఫలమయ్యారని ఆయన అన్నారు నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహాని పట్టణంలోనికి మార్చాలని అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నారో ఇకపోతే ఇదే విషయాన్ని ఎస్సీ ఎస్టీ చైర్మన్ కూడా పలుమార్లు విన్నవించుకున్న స్పందించకపోవడంతో చెవిటి వాడి ముందు శంఖం వూదిన చందంగా తయారైంది. తప్ప పరిష్కారం లేదు కానీ వారి ఆర్భాటాలకు మాత్రం ప్రజాధనాన్ని వృదా తప్ప ఏమీ ఉండదన్నారు. ఇకపోతే పాణ్యం మండలం కవులూరులో అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటు చేస్తామంటే అలాంటి వారిపై కేసులు బనాయించడానికి ముందున్నారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు ఇకనైనా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహాని పట్టణంలోనికి మార్చాలని పాణ్యం మండలంలోని కవులూరులో గ్రామంలో అంబేద్కర్



విగ్రహాని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని వారు హితవు పలికారు.

# ఖిజర్ యప్పై గోల్డ్ కప్ విజేతగా ధారసింగ్ ఎలెవన్ సంగారెడ్డి జట్టు

జహీరాబాద్)

జహీరాబాద్ పట్టణంలో ఆదివారం నాడు ఖిజర్ యప్పై గోల్డ్ కప్ ఫైనల్ పోటీల్లో ధారసింగ్ ఎలెవన్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 195 పరుగులు చేయగా శేకపూర్ సిసి 196 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శేకపూర్ జట్టు 20 ఓవర్లలో 182 పరుగులకు అలౌట్ అవ్వడంతో 13 పరుగుల తేడాతో శేకపూర్ సిసిపై విజయం సాదించి ఖిజర్ యప్పై గోల్డ్ కప్ ఛాంపియన్ గా ధారసింగ్ ఎలెవన్ జట్టు నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా జేసీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా యుద్వీర్ శేకపూర్ నిలిచారు. యుద్వీర్ కు 50 వెయ్యిల రూపాయలను జడ్పి చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఇవ్వగా ట్రాఫీని మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్, విన్నర్ ట్రాఫీని మాజీ మంత్రి హరీష్ రావు ఇవ్వగా, రన్నర్ ట్రాఫిని ఎంపీ బిబి పాటిల్, రన్నర్ జట్టుకు 3 లక్షల 33 రూపాయలు ఎమ్మెల్యేలు మణిక్ రావు, చింత ప్రభాకర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విజేత జట్టు ధారసింగ్ ఎలెవన్ కు నేషనల్ హాజీ కమిటీ మేంబర్ ఐజాజ్ హుస్సేన్, ఖిజర్ యప్పై చేతుల మీదుగా 5 లక్షల 55 వెయ్యిల రూపాయలు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును జెసి కి జైపూర్ కార్పోరేటర్ మొహమ్మద్ జక్రియా చేతుల మీదుగా ఇచ్చారు.





# 80 ఎకరాల మాన్యం ఉన్న నిర్లక్ష్య వైఖరి.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 15:

మండలంలోని బొల్లవరం గ్రామ ఈశ్వర ,చెన్నకేశవ ఇతర మాన్యాలకు సంబంధించి 80 ఎకరాల దేవుని మన్యం ఉన్న సంక్రాంతి పర్వదిన సందర్భంగా నిర్లక్ష్య వైఖరి అవలంబించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది భోగి నుండి సంక్రాంతి కనుమ పూర్తి అయ్యేవరకు గ్రామంలోని శివ రామాలయం, చెన్నకేశవ, ఆంజనేయస్వామి ఆలయాలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేపట్టేవారు. కానీ ఇందుకు విరుద్ధంగా సోమవారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు ముగుస్తున్న సందర్భంలో ఆలయాలకు విద్యుత్ అలంకరణ చేయటానికి సంబంధిత కాంట్రాక్టర్ ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకోవడం మరియు ప్రశ్నించడం తో ఎలాంటి అలంకరణ లేకుండా కాంట్రాక్టర్ వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. మహానంది దేవస్థానం తో వ్యవసాయ భూముల ద్వారా పోటీ పడుతూ అంతకు సమానంగా ఆలయ భూముల్లో ఆదాయ సమర్జన ఉన్న ఆలయానికి ప్రతి ఏడాది నిర్వహించే విధంగా ఉన్న కనీస విద్యుత్ అలంకరణ చేపట్టకపోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై గ్రూప్ టెంపుల్ వారు వివరణ గ్రామస్తులకు తెలియపరచాల్సి ఉంది.

# ఖిజర్ యాప్పై గోల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్లు ఎంతో రసవత్తరంగా జరిగాయి

**- మాజీ మంత్రి,సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు**

జహీరాబాద్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగా రెడ్డి స్టేడియం మైదానంలో గత వారం లో జరిగిన ఖిజర్ యాప్పై గోల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్లు 15 జట్లు తలపడ్డాయి. ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫైనల్లో తలపడ్డ సంగారెడ్డి దారాసింగ్ సిసి జట్టు, షేకాపూర్ సి సి జట్టు పై విజయం సాధించడంతో ట్రోఫీతో పాటు ఐదు లక్షల 55 వేల 55 రూపాయల నగదును హరీష్ రావు అందజేశారు. రన్నర్ గా నిలిచిన శేఖాపూర్ జేపీ సీసీ జట్టుకు ట్రోఫీ తో పాటు మూడు లక్షల 33 వేల 333 రూపాయల నగదును మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ కు ఖిజర్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి క్రికెట్ ఆటగాళ్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తో మాట్లాడి జహీరాబాద్ బాగారెడ్డి క్రీడా మైదానాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖిజర్ యప్పై టోర్నీ నిర్వాహకులు ఖిజర్ యప్పై, స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఎంపీ బీబీ పాటిల్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,జడ్పీ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కోహిర్ మండల సీనియర్ నాయకులు మ్యాతరి ఆనంద్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# బోరంచ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్

మానూర్)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో ఆదివారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నేపథ్యంలో గ్రామ యువత యువకులు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.అందులో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ జనార్ధన్, సునీల్,శ్రీశైలం , బాలకృష్ణ, తెలిపిన ప్రకారం పది టీమ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.అనంతరం టోర్నమెంట్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ... గ్రామానికి చెందిన మహేష్ కుమార్ టీమ్ మొదటి బహుమతి, గ్రామానికి చెందిన బీరప్ప టీమ్ రెండోవ బహుమతి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ జనార్ధన్, సునీల్,శ్రీశైలం , బాలకృష్ణ, వెంకట్, రాజు, శ్రీనివాస్ గౌడ్, గ్రామానికి చెందిన గని పటేల్, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు

# ఇందూర్ లో ఘనంగా గడపగడపకు శ్రీరాముని అక్షింతల పంపిణీ

రాయికోడ్)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ఇందూర్ గ్రామంలో ఆదివారం నాడు శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా హనుమాన్ దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ చెన్న మల్లికార్జున స్వామి పూజాకార్యక్రమం నిర్వహించారు.అనంతరం పెద్దలు,యువకులు,పిల్లలు భక్తిశ్రద్ధలతో శ్రీరాముడి నామస్మరణతో భజన చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి అయోధ్య శ్రీరాముడి సూచన పత్రం,మందిరం ఫోటో కరపత్రం,అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది,అలాగే జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ గురించి తెలియజేస్తూ ఆరోజు చేసే కార్యక్రమాలు గురించి తెలిపి అందరూ ఇంట్లో పూజ చేసి సాయంత్రం ఇంటి ముందు 5 దీపాలను వెలిగించాలని సూచించారు.

# విద్యార్థులకు పతంగులు, ధారాలను పంపిణీ

జహీరాబాద్)

మొగుడం పల్లి మండలం మన్నపూర్ గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జహీరాబాద్ పట్టణంలో బాగారెడ్డి పల్లి కాలనిలో ఇంటింటికి చెత్త సేకరించే కాలనీ విద్యార్థులకు పతంగులను మరియు ధారాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మారుతి రావు పాటిల్, డాక్టర్ రాహుల్,ఉపాధ్యాయులు నాగరాజు, జై సింగ్ హెచ్డిఎఫ్సి రఘు రాఘవ రవి నర్సాపూర్, మహేష్ యాదవ్ మన్నాపూర్ డాక్టర్ ,శివశేఖర్,మొగులప్ప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# యువత కు ప్రాధాన్యత ఇవ్వాలి

నారాయణ ఖేడ్)
గత ప్రభుత్వం హయాంలో యువత కు పట్టించుకోలేదని మనూరు మండల యువ నాయకులు దుమ్మ రాజు అన్నారు. ఆదివారం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని యువత తో కలసి వెళ్లి ఆయన కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు యువత సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం యువత సమస్యలను పరిష్కరింస్తుదనే ఉద్దేశ్యం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం ను గెలిపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత విషాలవత్ రమేష్,ప్రకాష్,రాములు,విశాల్,గురునాథ్,సుధాకర్,సుభాష్, రాందాస్ తదితరులు ఉన్నారు.

# తెల్లాపూర్ మున్సిపాలిటీలో ముగ్గుల పోటీలు

**-ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేసిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



పటాన్ చేరు)
సంక్రాంతి పండుగ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ 6వ వార్డులో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

# జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



జహీరాబాద్ ) సంక్రాంతి పండుగ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మొగుడం పల్లి జెడ్పీటీసీ,అరుణ మోహన్ రెడ్డి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యలనిచ్చే భోగి సరదానిచ్చే సంక్రాంతి కమ్మని కుసుమ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులు నింపాలని ప్రజలందరి జీవితాల్లో అరిష్టాలను, చెడును దహింపజేసి సకల భోగభాగ్యాలను పంచేలా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని, సుఖ సంతోషాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# అయోధ్య శ్రీరామ మందిర నిర్మాణం అక్షింతలు ఇంటింటి వితరణ





న్యాల్కల్)
న్యాల్కల్ మండలంలోని మామిడిగి గ్రామంలో యువత ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల ఇంటింటి వితరణ కార్యక్రమం చేపట్టారు,గ్రామంలో మందిరం నుండి ఇంటింటికి అక్షింతల వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులతో నేల కోత మరియు నీటి వనరులనుసంరక్షించుకోవచ్చు



జహీరాబాద్)
వాటర్ షెడ్ పనులతో నేల కోత మరియు నీటి వనరులను సంరక్షించుకోవచ్చని జహీరాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు ఆదివారం రంజోల్ గ్రామంలో మహీంద్రా కంపెనీ వారి ఆర్థిక సహకారంతో బైఫ్ స్వచ్ఛంద సంస్థ వారి చేత నిర్వహిస్తున్న వాటర్ షెడ్ పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు సామాజిక సేవలో భాగంగా రైతుల కొరకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని తెలిపారు నేల కోతకు గురికాకుండా ఆనకట్టలు నిర్మాణం బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ మరియు ఫామ్ పాండ్స్ నిర్మాణం చేపడతామని ఆసక్తి గల రైతులు తమకు సంప్రదించి ఈ యొక్క పనులన చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ బైఫ్ స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ మేనేజర్ అరుణ్ కుమార్ రైతులు మోహన్ చంద్ర రాములు అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు



# కేతకి లో ఖేడ్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఝరా సంగం)
నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా పట్లోల సంజీవ రెడ్డి అనుపమ దంపతులు తనయుడు డా అనురాగ్ రెడ్డితో కలిసి సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ అధ్యక్షలు హన్మంత్ రావు పాటిల్ సీనియర్ మండల నాయకులు ఈ సంక్రాంతి ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పలు గ్రామాలలో గడపగడపకు శ్రీరాముడి అక్షింతల పంపిణీ





రాయికోడ్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని పంపాడ్, ధర్మపూర్ గ్రామాలలో సోమవారం రోజున అయోధ్య బాలరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సీత రాముల చిత్ర పటానికి,హనుమంతుడికి పూజ కార్యక్రమం నిర్వహించి,పుర విధులగుండా పిల్లలు,పెద్దలు,యువకులు జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ,ప్రతి ఇంటికి వెళ్లి గుడి విశిష్టత గొప్పతనం వివరిస్తూ,రాముడి ప్రాణ ప్రతిష్ట వివరిస్తూ అక్షింతలు వితరణ చేయడం జరిగింది.అలాగే జనవరి 22వ తేదీన ప్రతి ఒక్కరి ఇళ్లను శుభ్రం చేసుకొని,సంధ్య వేళలో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకొని పిల్లలు పెద్దల ఆశీస్సులు తీసుకోని అందరూ శ్రీరాముడి ఆశీర్వచనం తీసుకోవాలని వివరించడం జరిగింది.

# చేర్యాలలో గడ్డి కట్టలు దగ్ధం

**ఫైర్ ఇంజన్ అందుబాటులో లేక పోవడంతో పూర్తిగా కాలిపోయాయి**



చేర్యాల)
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మొండిచింత కాలనీలో పండుగ పూట తీవ్ర విషాదం జరిగింది. భువనగిరి కమలమ్మ, వెంకటనర్సు గల రైతులు తన ఇంటి వద్ద 200 వరకు గడ్డి కట్టలు నిల్వ ఉంచారు. ఆదివారం మిట్టమధ్యాహ్నం ఆ గడ్డికట్టల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అక్కడ గమనించిన కాలనీ వాసులు వెంటనే బిందెలతో నీళ్లుపోసి ఆర్పివేయగ మంట ఆగకపోగ,ఆ గడ్డికి కొద్దిదూరం లో ఉన్న బోరు సహాయంతో కూడా మంటలు ఆర్పేలోపే గడ్డి మొత్తం కాలి బూడిద అయింది. ఈ మంట ఎలా అంటుకున్నదో తెలియక బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. చేర్యాలలో ఫైర్ ఇంజన్ లేక గడ్డి కట్టలను ఆపలేక మొత్తం గడ్డి పూర్తిగా కాలిపోయాయనీ,ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేస్తే సిద్దిపేట లేదా జనగామ ఎక్కడనుంచి వచ్చిన గంటన్నర సమయం పడుతుంది అని,ఇలా పూర్తిగా కాలిపోయెందుకు కారణం అందుబాటులో చేరియలలో ఫైర్ స్టేషన్ లేకపోవడమేనని,ఇటువంటి పరిస్థితి మళ్లీ జరగకుండా చేర్యాల లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు తెలిపారు.గడ్డి మొత్తం కాలిపోయి ఎక్కడ దిక్కులేని స్థితిలో ఉన్నామని ఎవరైనా మమ్మల్ని ఆదుకొవాలని బాధితులు కోరారు.

# బావిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



న్యాల్కల్)
న్యాలకల్ మండల పరిధిలోని హుస్సేల్లి గ్రామ చౌరస్తా సమీపంలోని బావి లో వ్యక్తి శవంగా పడి ఉన్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం హుస్సేల్లి గ్రామ చౌరస్తా లో సమిఖాన్ అనే వ్యక్తి వ్యవసాయ బావిలో ఎదో పెద్ద శబ్దం వచ్చిందని బావి జైపాల్ అనే వ్యక్తి బావి దగ్గర కు వెల్లి చూడగా అందులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పడి చనిపోయారు అని హెూటల్ జైపాల్ గ్రామ కార్యదర్శి నాగభూషణం కు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కార్యదర్శి నాగభూషణం పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు వచ్చి బావిలో నుండి శవం ను తీసి పోస్టుమార్టం కు తరలించారు. కార్యదర్శి నాగభూషణం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హాదునూర్ పోలీసులు

# ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేద్దాం

**- పెన్నార్ కార్మికులతో 'కాట' సమావేశం**



పటాన్ చేరు)
పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో పెన్నార్ కంపెనీ ట్రేడ్ యూనియన్ నాయకులతో జరగబోయే ట్రేడ్ యూనియన్ ఎన్నికల గురించి సమావేశమయ్యారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు కంపెనీలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజెయాలని కోరారు, ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్మికుల సంక్షేమానికి తామెప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

# పండగపూట ఓ ఇంట విషాదం

**అన్నచెల్లెలు పతంగి ఎగురవేస్తుండగా కరెంటు షాక్**

**అన్న శివకుమార్ మృతి - గ్రామంలో విషాదఛాయలు**



జహీరాబాద్, జనవరి15,
సంక్రాంతి పండగపూట అన్నచెల్లెలు సంతోషంగా పతంగులు ఎగురవేస్తూ సంబురపడుతుంటే... విధి వాళ్ల సంతోషాన్ని ఓర్వలేదేమో ఆ రక్కసి కరెంట్ తీగతుల రూపంలో ఓ నిండు ప్రాణాన్ని బలితీకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పొట్టిపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ (21) ఉదయం పూట తన చెల్లెలుతో కలిసి ఇంటిపక్కన పతంగి ఎగరవేస్తుండగా కరెంటు షాక్ తగిలి తలకు బలమైన గాయమైంది. స్పృహ తప్పి కిందపడిపోయాడు. దీనితో ఆ యువకున్ని హుటాహుటిన జహీరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిస్తుండగా ప్రాణాలు విడిచాడు. దీనితో గ్రామంలో సోమవారం నాడు విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఉదయం వరకు తమతో సరదాగా కలిసి ఉన్న మిత్రుడు కరెంటు షాక్ తో మరణించడంతో స్నేహితులు బోరున విలపించారు. పలువురు శివకుమార్ మృతదేహనికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





నారాయణ ఖేడ్)
నారాయణఖేడ్ లో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల్ల సంజీవరెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గౌడ కులస్తుల అభ్యున్నతికి తోడ్పడతానని ఆన్నారు.కాంగ్రెస్ హయాంలోనే గీతా కార్మికులు అభివృద్ధి చెందారని అన్నారు.గీతా కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని అన్నారు.అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘానికి సానుకూలంగా స్పందించి క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషకరమని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో గీతా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో గీతా కార్మికుల సంక్షేమానికి ఐదువేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ కు సమర్థవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామం లో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరారు.అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మరియు గౌడ సంఘం నాయకులు గౌరవ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి లను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి మాణిక్ గౌడ్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నర్సింహా గౌడ్,గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్,రాంచెందర్ గౌడ్,విఠల్ దాస్ గౌడ్,సంఘం మనూర్ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్,ట్రావెల్స్ యూనియన్ అధ్యక్షుడు రాజు గౌడ్,నాయకులు డా.బాలా గౌడ్,శ్రీనివాస్ గౌడ్,అనిల్ గౌడ్,భూమా గౌడ్,రామా గౌడ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మన్ గౌడ్,అశోక్ గౌడ్,కృష్ణ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నడుము అందాలతో మాయ చేస్తోన్న వేదిక

బాలయ్య రూలర్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. తెలుగులో ఆమె చేసిన రజాకార్ మూవీ రిలీజ్ కి సిద్ధమవుతోంది. సౌత్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న అందాల భామ వేదిక. ఈ మరాఠీ ముద్దుగుమ్మ తమిళంలో మదరాసి సినిమాతో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత లారెన్స్ ముని సినిమాతో మొదటి హిట్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తెలుగులో కూడా రిలీజ్ అయ్యి సక్సెస్ అయ్యింది. కళ్యాణ్ రామ్ విజయదశమి సినిమా ద్వారా టాలీవుడ్ లోకి డైరెక్ట్ ఎంట్రీ ఇచ్చింది. %ఖుబంవఖఅఎబ్వ / ాశ్మీఖుఎవం: 1.34% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ% ఈ సినిమా డిజాస్టర్ అయిన తరువాత నారా రోహిత్ మొదటి చిత్రం బాణంతో సక్సెస్ అందుకోవడంతో పాటు నటిగా కూడా మంచి మార్కులు సొంతం చేసుకుంది. అయితే తరువాత తెలుగులో చెప్పుకోదగ్గ అవకాశాలు రాలేదు. అయితే తమిళ్, మలయాళీ భాషలలో మాత్రం మంచి అవకాశాలు సొంతం చేసుకుంది. నాగార్జున బంగార్రాజు సినిమాలో గెస్ట్ అపీరియన్స్ ఇచ్చింది. బాలయ్య రూలర్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. తెలుగులో ఆమె చేసిన రజాకార్ మూవీ రిలీజ్ కి సిద్ధమవుతోంది. అలాగే జంగిల్ అనే మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 18 ఏళ్ళు కావస్తోంది. అయిన కూడా ఇప్పటికి వన్నె తగ్గని అందంతో మెరిసిపోతూనే ఉంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ భాగా యాక్టివ్ అయ్యింది. ముఖ్యంగా ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా అందాల ప్రదర్శన చేస్తూ హాట్ ఫోటోలని షేర్ చేస్తోంది. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. కమర్షియల్ యాడ్స్ కూడా చేస్తూ ఉండటంతో గ్లామర్ పరంగా డోస్ పెంచింది. వేదిక అందానికి ఆమె నడుమే ఆభరణం. అందుకే దర్శకులు కూడా ప్రత్యేకంగా వేదిక నడుమునే ఫోకస్ చేయడానికి ఇష్టపడతారు. ఆమె కూడా తన అందాన్ని రెట్టింపు చేసే నడుము సోయగాలు చూపిస్తూ కుర్రకారుని బుట్టలో వేసుకుంటుంది. తాజాగా అదిరిపోయే ఫోజ్ తో నడుము అందాన్ని ఎలివేట్ చేస్తూ తీసుకున్న ఫోటోని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటో కాస్త ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ అందాలకి ఫ్యాన్స్ ఇన్ స్టాగ్రామ్ లో కవితలతో కితాబు ఇస్తూ ఉండటం విశేషం

## చీరకట్టులో బలగం కావ్య.. స్టన్నింగ్



సంక్రాంతి స్పెషల్ గా చీర కట్టుకుని ఫోటోలు దిగింది ఈ అమ్మడు. పండుగ శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేసింది. భోగి మంటలు వెలుగుతున్నట్లు కామెంట్లు ఉండాలంటూ క్యాప్షన్ ఇచ్చింది. తెలుగులో ఎన్నో చిత్రాల్లో బాలనటిగా నటించి అలరించిన కావ్య కళ్యాణ్ రామ్.. బలగం సినిమాతో సూపర్ ఫేమ్ సంపాదించుకుంది. 2023లో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ సినిమాతో ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ప్రియదర్శికి జంటగా నటించి తన సహజ నటనతో ఆకట్టుకుంది. ప్రత్యేక ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. %ూశ్రీఖుఎఖఅఎబ్వ / ాశ్మీఖుఎవం: 1.17% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ% సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది ఈ అమ్మడు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫొటోలను అప్డేట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో దిగిన ఫొటోలను తన అభిమానులతో పంచుకుంటోంది. మోడ్రన్ డ్రెస్సులతోపాటు చీరలు, హాఫ్ శారీల్లో కూడా అందాలను ఆరబోస్తోంది. కుర్రకారు మతులను పోగొడుతోంది. సంక్రాంతి స్పెషల్ గా చీర కట్టుకుని ఫోటోలు దిగింది ఈ అమ్మడు. పండుగ శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేసింది. భోగి మంటలు వెలుగుతున్నట్లు కామెంట్లు ఉండాలంటూ క్యాప్షన్ ఇచ్చింది. కావ్య కొత్త పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చీరకట్టులో ముద్దుగుమ్మ కుందనపు బొమ్మలా కనిపిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. సంక్రాంతి పండగంతా ఈ అమ్మడి చిరునవ్వులోనే దాగుని ఉందని అంటున్నారు. వైలట్ కలర్ బ్లౌజ్, క్రీమ్ కలర్ శారీలో అమ్మడి లుక్ అదిరిపోయిందని చెబుతున్నారు. గంగోత్రి, స్నేహమంటే ఇదేరా, ఠాగూర్, అడవి రాముడు, బన్నీ, సుభాష్ చంద్రబోస్ చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య. గతేడాది మసూద మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. హారర్ జోనర్ లో తెరకెక్కిన ఆ మూవీ హిట్ టాక్ తెచ్చుకుంది. తిరువీర్, సంగీత ప్రధాన పాత్రలు చేసిన ఈ చిత్రంలో కావ్య పాత్ర నిడివి తక్కువే అయినా.. ఉన్నంతలో మెప్పించే ప్రయత్నం చేసింది. ఇక రెండో సినిమా బలగంతో బ్లాక్ బస్టర్ అందుకుంది. తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ మూవీకి గాను అనేక అవార్డులను కూడా దక్కించుకుంది. వరుస రెండు హిట్ లు కొట్టిన ఈ బ్యూటీ నటించిన మూడో సినిమా ఫ్లాప్ అయింది. కోడూరి సింహ హీరోగా నటించిన ఉస్తాద్ మూవీతో హ్యాట్రిక్ కొడదామనుకున్న కావ్యకు నిరాశే ఎదురైంది. మరి కావ్య కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి

## అమీర్ కూతురి విందులో మృణాల్ హొయలు



జనవరి 10న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన సాంప్రదాయ క్రైస్తవ వేడుకలో పెళ్లి చేసుకున్న తర్వాత అమీర్ ఖాన్ కుమార్తె ఇరా ఖాన్ -నుపుర్ శిఖరే జనవరి 13న లో పెళ్లి రిసెప్షన్‌ను నిర్వహించారు. జనవరి 10న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన సాంప్రదాయ క్రైస్తవ వేడుకలో పెళ్లి చేసుకున్న తర్వాత అమీర్ ఖాన్ కుమార్తె ఇరా ఖాన్ -నుపుర్ శిఖరే జనవరి 13న లో పెళ్లి రిసెప్షన్‌ను నిర్వహించారు. నవ వధువు తండ్రి నటుడు, అమీర్ ఖాన్ ఈ వేడుకలను భారీగా ప్లాన్ చేసారు. ఖాన్–నూపూర్ శిఖరే వెడ్డింగ్ రిసెప్షన్ లో అతిథుల హంగామాకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఐరా ఎరుపు రంగు లెహంగాలో కొద్దిపాటి ఆభరణాలు స్మోకీ మేకప్ లుక్‌తో అందంగా కనిపించింది. నుపుర్ తన రిసెప్షన్‌కు నల్లటి షేర్వాణీని ధరించాడు. ఇరా ఖాన్ – నుపుర్ శిఖరే జనవరి 3 న ముంబైలో రిజిస్టర్ మ్యారేజ్ ద్వారా తమ సంబంధాన్ని అధికారికం చేసుకున్నారు. నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ లో జరిగిన రిసెప్షన్ లో చాలా మంది స్టార్లు కనిపించగా, ఇందులో అందాల కథానాయిక మృణాల్ ఠాకూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మృణాల్ ఎప్పటిలానే ఈ ఈవెంట్ కి చాలా సింపుల్ లుక్ తో హాజరైనా కానీ, తనదైన అందమైన చిరునవ్వు బ్రిలియన్సీతో కట్టి పడేసింది. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు యువతరంలో వైరల్ గా మారుతోంది. ఇక మృణాల్ ఈవెంట్ కి చేరుకోగానే ఫోటోగ్రాఫర్లు తనపై ఫ్లాష్ లతో విరుచుకుపడ్డారు. మృణాల్ దక్షిణాదిన పెద్ద స్టార్. ఇప్పుడు హిందీ పరిశ్రమలోను ఓ వెలుగు వెలిగేందుకు తనవైన ప్రణాళికలను కలిగి ఉంది. ఈవెంట్లో ఇరా– నూపుర్ జంట రొమాంటిక్ ఫోజ్ కూడా అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అమీర్ ఖాన్ – అతని మాజీ భార్య రీనా దత్తా కుమార్తె అయిన ఇరా ఖాన్ కి ఇది ఎంతో గొప్ప ఆనందక్షణం. ఈ పార్టీకి బాలీవుడ్ మొత్తం తరలివచ్చింది. ఇరా ముంబై రిసెప్షన్‌కు సినీ పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. షారుఖ్ ఖాన్, గౌరీ ఖాన్, సల్మాన్ ఖాన్, అనిల్ కపూర్, నాగ చైతన్య తదితర ప్రముఖులు ఈ పార్టీకి హాజరయ్యారు. షోబిజ్ నుండి పెద్ద స్టార్లతో పాటు, క్రీడారంగం, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ వేడుకకు విచ్చేసి నవదంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్‌లో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే కూడా పాల్గొన్నారు



## సంక్రాంతి వేళ నిధి మెరుపులా!

ఇదిగో ఇక్కడిలా డిజైనర్ ఔట్ ఫిట్ లో అగ్గిరాజేస్తుంది. షోల్డర్ లెస్ డిజైన్ లో అమ్మడి అందాలకి ఫిదా అవ్వాల్సిందే. వైట్ కలర్ లో అమ్మడి స్కిన్ టోన్ మ్యాచ్ అయిపోయింది. అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చిన సంగతి తెలిసిందే. గ్లామర్ వరల్డ్ లో ఎలా ఫోకస్ అవ్వాలో! టెక్నిక్ పట్టుకుని ముందుకెళ్తుంది. చిట్టిపొట్టి దుస్తుల్లో...బికినీ అందాల్లో..స్కిన్ షోతో యువతని ఎలా ఆకర్షిం చాలో! పనిగట్టుకుని షో చేస్తుంది. తాజాగా బ్యూటీ మరో వెడెక్కించే ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది ఇదిగో ఇక్కడిలా డిజైనర్ ఔట్ ఫిట్ లో అగ్గిరాజేస్తుంది. షోల్డర్ లెస్ డిజైన్ లో అమ్మడి అందాలకి ఫిదా అవ్వాల్సిందే. వైట్ కలర్ లో అమ్మడి స్కిన్ టోన్ మ్యాచ్ అయిపోయింది. జెబ్బల నుంచి చేతి మణికట్టు వరకూ ధరించిన డిజైన్ అమ్మడిని ఎంతో అందంగా హైలైట్ చేస్తుంది. చెవులకు పొడవైన రింగులు ధరిం చింది. అమ్మడు మ్యాకప్ అయిన విధానం..హెయిర్ స్టైల్ ప్రతీది నిధిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. మొత్తంగా అమ్మడు ముస్తాబైన విధానం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. నిధి బ్యూటీపై పడే కామెంట్ల గురించైతే ఎప్పటిలాగే చెప్పాల్సిన పనిలేదు. ఇక నిధి అగర్వాల్ కెరీర్ సంగతి చూస్తే 'హరి హర వీరమల్లు' లాంటి క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడి టాలీవుడ్ ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది. సక్సస్ తో పాన్ ఇండియాలో ఐడెంటిటీ దక్కుతుందని ఆశపడుతుంది. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ అందుకుని సిసలైన లీగ్ లో అడుగు పెట్టాలని చూస్తోంది. కానీ తానెంత తొందరప డుతున్నా ఆ ప్రాజెక్ట్ అంతకంతకు ఆలస్యమవుతోన్న సంగతి తెలిసిందే. తనకన్నా వెనకొచ్చిన వారెంతో మంది లైమ్ లైట్ లోకి దూసుకుపోతున్నారు. కొత్త అవకాశాలతో బిజీ భామలుగా కనిపిస్తున్నారు. కానీ నిధి మాత్రం నత్తనకడనే సాగుతుంది. ఈ దశ నుంచి బయటకు రావాలని ఫేమస్ జ్యోతిష్యుడితో ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే

